# "పరాన్న జీవులు"

భార్గవ్ వీడియో క్యాసెట్లు అద్దెకిచ్చే లైబ్రరీలో కబురు పెట్టగానే, షాపు కుర్రాడు భార్గవ్ కుడి చెవిని చటుక్కున చేజిక్కించుకుని - ప్రియుడి చెవిలో (ప్రియురాలు ముద్దివ్వనా అంటూ ఊరించే స్టయిల్లో ఏదో రహస్యంగా ఊదాడు.

'ఆ టైపు క్యాసెట్లేమైనా కావాలా సార్?''

ఆ షాపు వాడు ''ఏ (A) టైపు'' క్యాసెట్ల గురించి రిఫర్ చేస్తున్నాడో అర్ధమవ్వడానికి కొంచెం టైం పట్టింది భార్గవ్‌కి.

''అలాంటివేవీ కాదయ్యా నాయనా... లిస్ట్‌లో ఉన్న తెలుగు సినిమా క్యాసెట్లు కావాలి. చూసి ఇవ్వు'' అని అన్నాడు భార్గవ్.

ఆ లిస్ట్‌లో ఉన్న సినిమా పేర్లన్నీ చదివాడు షాపు వాడు.

1. శ్రీ వారికి ప్రేమ లేఖ
2. అహ నా పెళ్ళంట
3. వివాహ భోజనంబు
4. రెండు రెళ్ళు ఆరు
5. జయమ్ము నిశ్చయమ్మురా!

ఆ ఐదు క్యాసెట్లూ వెదికి భార్గవ్ కందిస్తూ ''ఏం సార్ అన్నీ జంధ్యాల కామెడీ సినిమాలే తీసుకెళ్తున్నారే!?'' అన్నాడు షాపతను బదులేం చెప్పకుండా చిన్నగా నవ్వేసి క్యాసెట్లు తీసుకుని బయటకొచ్చేశాడు భార్గవ్.

వీడియో పార్లర్‌లో క్యాసెట్లు తీసుకుని నేరుగా నవలలు అద్దెకిచ్చే ఓ లెండింగ్ లైబ్రరీ కొచ్చాడు భార్గవ్. తనకవసరమైన తెలుగు నవలల్ని అడిగి తీసుకున్నాడక్కడ. వాటిలో - ఆదివిష్ణు, ముళ్ళపూడి వెంకటరమణల హాస్య రచనలతో బాటు, ఎర్రంశెట్టిశాయి హ్యూమరాలజీలూ, మల్లిక్ కార్టూన్ల సంకలనాలూ, మల్లాది వెంకటకృష్ణమూర్తి 'తేనె టీగ'లూ కూడా ఉన్నాయి. ఆ నవలలన్నీ మూట కట్టుకుని లైబ్రరీ నుండి బయటి కడుగు పెట్టాడు.

* * *

అర్ధరాత్రి పన్నెండు దాటింది.

పడగ్గదిలో భార్గవ్ భార్య శ్రీవిద్య నిద్ర రాక పక్క మీద పొర్లుతూ 'అవస్థ'పడ్తోంది. రాత్రి భోజనంలో తిన్న ములక్కాయల పులుసులో ఏ అఫ్రోడిసియాక్స్ ఉన్నాయో ఏమో కానీ ఆమెకా వేళ ఎందుకో ఎప్పుడూ లేనంత ''హుషారు'గ వుంది. ఆ ''హుషారు'ని ఏ మాత్రం ఖాతరు చేయకుండా వి.సి.పి.లో సినిమాలు చూస్తూ గడుపుతున్న భర్తమీద కోపం బుస్సున పొంగుకొస్తోంది— బాగా ఉక్రోషంగా ఉంది.

పక్క మీద నుండి విసురుగా లేచి వెళ్ళి భర్త ఉన్న గది తలుపు తెరిచి చూసింది. హార్రర్ సిన్మాల్లో దెయ్యాలు ప్రత్యక్షమయ్యే ముందు కనిపించేట్లుగా తెల్లటి పొగ సుళ్ళు తిరుగుతూ మేఘంలా కమ్మేసి ఉంది గది నిండా. ఇల్లు తగలబడి పోతుందేమోనన్న ఆందోళనతో అగ్ని మాపకదళం వాళ్ళకి ఫోన్ చేయడానికుపక్రమించబోయింది శ్రీవిద్య. ఇంతలో... లోపల ఏదో ఆకారం లీలగా కనిపించనట్లైన ఆ ప్రయత్నాన్ని తాత్కాలికంగా వాయిదా వేసింది. ఫ్యాక్టరీ గొట్టంలా సిగరెట్ పొగ పీల్చుతూ పెన్ చేతిలో పట్టుకుని పరమ సీరియస్‌గా ఆలోచిస్తూ కూర్చున్న భర్త ప్రొఫైల్‌ని ఆ పొగల్లోంచి గుర్తుపట్టిందామె! అప్పుడు నిర్ధారణ చేసుకుందా గదిలో పొగ - భర్త చేస్తున్న ధూమ పానం తాలుకే అని!! దాంతో ఫైర్ స్టేషన్ వాళ్ళకు ఫోన్ చేసే కార్యక్రమాన్ని కాన్సిల్ చేసేసుకుంది. టి.వి. తెర మీద ''రెండు రెళ్ళు ఆరు'' సినిమా తాలూకు ఏదో హాస్య సన్నివేశం నడుస్తోందప్పుడు. ఆ





## పెండేకంటి పబ్లిక్ స్కూల్

(సి.బి.ఎస్.ఇ. న్యూఢిల్లీ అనుబంధ సంస్థ)

ఇల్లూరు - కొత్తపేట - 518 186 బనగానపల్లె మండలం, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్

ఎల్.కె.జి. నుండి 12వ తరగతి వరకు 1991-1992 విద్యా సంవత్సరానికి

### అడ్మిషన్లు ప్రారంభమైనవి!

ఇది ఆదర్శవంతమైన గురుకుల పాఠశాల. బాలబాలికలకు ప్రవేశము కలదు. ఆరోగ్యకరము, ఆహ్లాదకరమైన పచ్చని వాతావరణములో 10 ఎకరముల మామిడి తోటలతో నెలకొల్పబడి, రాయలసీమలో రత్నాల ఖనిగా పేరుగన్నది. ఇది ఇంగ్లీషు మీడియం పాఠశాల. ప్రతి సంవత్సరమూ పదవ తరగతిలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణతను సాధించుచున్నది. 11వ తరగతి నుంచి N.D.A., మెడిసిన్, ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షలకు రెండేళ్ళ అదనపు ప్రత్యేక శిక్షణ ఇవ్వబడును. చదువులో వెనుకబడ్డ విద్యార్థులకు ప్రత్యేక ట్యూషన్ సదుపాయము కల్పించబడును.
పాఠ్యేతర, సహ పాఠ్య విషయములకు తగిన ప్రాధాన్యత కలదు. సంగీతము, డ్రాయింగ్, యోగాసనములకు కోచ్‌లు కలరు. బాలబాలికలకు వేర్వేరు వసతి కలదు. పుష్టికరమైన సంపూర్ణాహారము పరిశుభ్రముగా స్టీమ్ కుక్కర్లపై వండించబడును. నూట నలభై పడకల కొత్త అదనపు హాస్టల్ భవనము నిర్మించబడినది. అన్ని అర్హతలు, శిక్షణ కలిగిన ఉపాధ్యాయులు, అంకిత భావముతో విద్యార్థులను కన్నబిడ్డల వలె మామకొందురు.
సీట్లు పరిమితముగా కలవు. ప్రాస్పెక్టస్ కొరకు 25/- ఎం.ఒ. ద్వారా లేదా బ్యాంకు డ్రాఫ్టు ద్వారా పెండేకంటి పబ్లిక్ స్కూలు పేర బనగానపల్లె బ్రాంచ్‌లో చెల్లునట్లుగా మే నెల 20వ తేదీ లోపు పై స్కూల్ అడ్రస్‌కు పంపగలరు.

ప్రిన్సిపాల్

— గుమ్మడి రవీంద్రనాథ్

సినిమా చూస్తూ, అప్పుడప్పుడూ పేపర్ మీద ఏదో నోట్ చేసుకుంటున్నాడు భార్గవ్. పబ్లిక్ పరీక్షలకి ప్రిపేరయ్యే విద్యార్థిలో కూడా కనపడనంత దీక్షా ఏకాగ్రతా కొట్టొచ్చినట్టు కన్పిస్తున్నాయతన్లో మట్టూ... లెండింగ్ లైబ్రరీ నుండి తెచ్చిన నవలలు చిందర వందరగా పడి వున్నాయి. కొన్ని పేజీల దగ్గర ఫ్లాప్స్ పెట్టి తెరిచి వున్నాయని టీపాయ్ మీదున్న యాష్ ట్రే, పీర్చి పారేసిన సిగరెట్ పీకల్తో కిక్కిరిసిపోయి వుంది.

ఎందుకోగాని భర్తను అలా చూస్తుంటే అసహజంగానూ, ఆడ్‌గానూ అనిపించింది. శ్రీవిద్యకు. భర్తకి అప్పుడప్పుడూ కథలూ వ్యాసాలూ వ్రాసే అలవాటుందనిఆమెకు తెలుసు. అయినా, ఏనాడూ కథల ప్లాట్స్ కోసం గానీ, రాసే 'మూడ్' కోసం గానీ ఇంత హడావుడి చేసి, ఇంత బీభత్స దృశ్యాలు సృష్టించిన గుర్తు లేదు.

అలికిడి కాకుండా పిల్లిలా మెల్లిగా అడుగులు వేసుకుంటూ దగ్గరకెళ్ళి భర్త వెనుకగా నిలబడి ఆ నవలల నుండి ఆ సినిమాల నుండీ అతను "ఎక్స్‌ట్రాక్ట్" చేస్తున్న దేవిటో గమనించింది శ్రీవిద్య. భర్త చేస్తున్న ఘన కార్యం ఏవిటో బోధపడటానికి ఎక్కువ సేపు పట్ట లేదామెకు!!

* * *

ఆ తర్వాత... నెల రోజులు గడిచాక...

ఓ సాయంత్రం, ఆఫీస్ నుండి వచ్చిన భార్గవ్‌కి కాఫీ కలిపి ఇస్తూ అడిగింది శ్రీవిద్య.

"ఏవిటలా ఉన్నారు?"

"ఎలా వున్నాను"? తల ఎత్తి భార్య ముఖంలోకి చూకుండానే కాఫీ కప్పు అందుకున్నాడు ముభావంగా.

"ఎలాగున్నారంటే... జస్ట్ అప్పుడే శీలం పోగొట్టుకున్న ఆడ పిల్లలా దిగులుగా, పేకాటలో సర్వస్వం - ఇన్‌క్లూడింగ్ అప్పుడు వేసుకున్న బట్టలు పోగొట్టుకున్న వాళ్ళా దీనంగా ఎపిలెప్టిక్ ఫిట్స్ నుండి అప్పుడే తేరుకుంటున్న పేషెంట్‌లా నీరసంగా, ప్రేమాభిషేకం సినిమాలో నాగేశ్వరరావు మైనస్ నల్ల శాలువాలా ట్రాజిక్‌గా..."

"వాళ్ళే ఆపిక వెధవ పోలికలూ నువ్వునూ" విసుక్కున్నాడు.

"మరేమైందో చెప్పండి. మీ ఆఫీసరు - మీ తోటి గుమస్తా వీరభద్రంలా మీరు కూడా రోజూ మార్కెట్‌కెళ్ళి కూరగాయలూ గట్రా తెచ్చి వాళ్ళింట్లో ఇవ్వడం లేదనీ, వాళ్ల మూడేళ్ళ బాబుని మీదెక్కించుకుని గుర్రం ఆట ఆడించటం లేదనీ, కాకా పట్టడమెలాగో బొత్తిగా తెలీసి అజ్ఞానిలా ఉన్నారని కసి రాడా మిమ్మల్ని?"

"..........."

"లేకపోతే, ఆఫీస్‌లో లేడీ టైపిస్టు మిమ్మల్ని అలక్ష్యం చేస్తూ మీ పక్క సీటు పీటర్‌తో క్లోజ్‌గా మూవ్ అవుతోందే అన్న విచారమా?"

"..........."

"అబ్బబ్బబ్బ... హైదరాబాద్ టి.వి. వాళ్ళు ప్రసారం చేసే హాస్య నాటిక చూస్తున్న ప్రేక్షకుడిలా ఏవిటంత విరక్తిగా చూస్తారు?' అసల్ని ప నే?"

ఎంత సాగినా భర్త ఎక్స్‌ప్రెషన్స్‌లో ఏ మాత్రం మార్పు రాకపోయేసరికి "ఏమైందండీ? ఎందుకలా ఉన్నారు?" అని కాస్త సీరియస్‌గా, కన్‌సర్న్‌తో అడిగింది శ్రీవిద్య.

అప్పుడు చెప్పాడు భార్గవ్ తన దిగులుకి కారణమేమిటో.

"ఆంధ్ర దీపం వార పత్రిక వాళ్ళు నిర్వహించిన హాస్య కథల పోటీకి ఎంతో శ్రమపడి వ్రాసి పంపానో కథ. ఈ వారం ఆ పోటీ తాలూకు ఫలితాలు ప్రకటించారు. చూడిదుగో."

ఆ వారం ఆంధ్ర దీపం పత్రికని భార్యకందించి మళ్ళీ చెప్పాడు.

"నా కథకి బహుమతి రాకపోగా కనీసం సాధారణ ప్రచురణకి కూడా స్వీకరించలేదు. ఆ డిజప్పాయింట్‌మెంట్ భరించలేకపోతున్నాను. ముళ్లపూడి వెంకటరమణ వ్యంగ్యాన్నీ, ఆదివిష్ణు, జంధ్యాల హాస్యాన్నీ ఎర్రంశెట్టి శాయి హ్యూమరాలజీలో మరగించి, మల్లాది 'ఆహ్లాదం'లో డీప్ ఫ్రై చేసి, మల్లిక్ కార్టూన్ల కాష్యూనట్లని అద్దిన "హ్యూమరొంటకం" నా కథ. అంత గొప్పగా, అంత శ్రమపడి వ్రాసిన నా కథకి బహుమతి రాలేదంటే... డామిట్..." పత్రికలో, హాస్య కథల పోటీ ఫలితాలు ప్రకటించిన పేజీలో దేనికోసమో క్యూరియస్‌గా వెదుకుతున్న శ్రీవిద్య కాళ్ళు ఒక్కసారిగా తళుక్కున మెరిశాయ్!!

భర్త కాళ్ళల్లోకి సూటిగా చూస్తూ అడిగింది.

"శ్రమపడి రాశానని చాలా గొప్పగా చెబ్తున్నారు... 'శ్రమ పడటం' అంటే - మీ సొంత బుర్రని ఎక్కడో తాకట్టు పెట్టేసి, ఆ రచయితల్నందర్నీ ఏక కాలంలో గ్రాండ్‌గా కాపీ కొట్టెయ్యడమన్న మాట? అంతేనా?" బుల్లెట్‌లా తగిలిందా ప్రశ్న అతడ్ని.

"కాపీ అంటే... మరి యథాతథంగా కాదు. కాపీ కొట్టినట్టు ఎవరూ తెల్సుకోలేనంత పకడ్బందీగా వాళ్ళ ఐడియాల్ని, నా కథలో వాడుకున్నాను. ఏదో పోటీ కథల కోసం కదా అని......"

"కక్కుర్తి పడ్డానంటారు. అంతేనా? ఛీ... షేమ్‌గా లేదు మీకు అలా చెప్పడానికి. అసలు సహజంగానే మీరు వ్రాసే కథల్లో సున్నితమైన హాస్యం సటిల్‌గ తొంగి చూస్తుంటుంది. ఆ రచయితల భావాల్ని 'దొంగిలించా'ల్సిన ఖర్మేంటసలు? వాళ్ళ రచనలను చదివి ప్రేరణ పొందడం వరకూ ఐతే ఫరవాలేదు... ప్లేగియరైజ్ చేయడం మాత్రం దారుణం. 'వాన్ ఫుడ్ ఓ యూజ్ ఇండివిడ్యువల్ యూజ్ వాన్స్ సెన్స్ పర్"! అలా కాకుండా మన ఒరిజినాలిటీని వదిలేసి, వేరొకర్ల రచయితల్ని కాపీ కొడ్తే, పక్కవాడి చొక్కా అద్దెకు తీసుకొని వేసుకున్నట్లుంటుంది"

ఓ క్షణం ఆగి మళ్ళీ చెప్పడం ప్రారంభించింది శ్రీ విద్య.

"ఆ మధ్య మీరు "ప్రేమ రోగి" అనే కథ ఒకటి వ్రాసి, ఏ పత్రిక్కి పంపాలా అని తెగ బుర్ర బద్దలు కొట్టుకుని చివరికి దేనికీ పంపకుండానే మర్చిపోయారే... ఆ కథని ఇదే పోటీకి మీకు తెలీకుండా పంపాను - మన పాప పేరుని మీ కలం పేరుగా తగిలించి! చూడండిక్కడ. ఆ కథకి రెండవ బహుమతి వచ్చింది' సంభ్రమంతో, ఆ వార పత్రికలోకి చూశాడు భార్గవ్.

రెండవ బహుమతి పొందిన కథ అన్నదానికెదురుగా ప్రేమ రోగి - 'అపూర్వ' విజయవాడ అని వుంది! వాళ్ళ ఏడాది కూతురి పేరు అపూర్వం!! కూతురు పేరు తన కలం పేరుగా అచ్చులో చదవగానే భార్గవ్ గుండెల్లో ఆనందం కెరటంలా ఎగిసిపడింది. అడోలెసెంట్ ఇన్‌ఫాచ్యుయేషన్ల మీద హ్యూమరస్‌గా వ్రాసిన చిన్న కథ అది. తన సొంత శైలితో, దేన్నీ కాపీ కొట్టకుండా ఎవర్నీ అనుకరించకుండా వ్రాసిన తన సొంత రచన అది!!

మెరిసే కళ్ళతో భార్య వంక చూశాడు. మనదైన సొంత బాణీనీ, ఒరిజినాలిటీనీ వొదిలేసి పొరుగు రచయితల రచనల మీద "పరాన్న జీవి"లా బ్రతకడం అంత నికృష్టం మరోటి లేదన్న రియలైజేషన్‌తో కలిగిన మెరుపుని భర్త కళ్ళలో చూసి తృప్తిగా నవ్వుతూ భర్తతో చెప్పింది ఒకే ఒక్క మాట.

**"It is better to fail in originality than to succeed in Imitation"** ●